629) దేసాళం / కేదారగౌళ

ప॥ ఎవ్వరము నేమిసేసే మేమిగడమలు నీకు । రవ్వగా శరణంటే రక్షించుటింతే ॥

చ॥ అందరు జేసినకర్మము లవి నీకు జీవనమై । అంది జీవించేనంటే నదియూ గాదు ।
కొందరు సురలుతోడై కూడిరాగా నసురలా । యిందరి గెలిచేనంటే నిదియూ గాదు ॥

చ॥ వొకచోట గలవు వేరొకచోట లేవంటే- । నకటా యెంచిచూచిన నదియూ గాదు ।
మొకమిచ్చి నొకగుణమున దిరిగేవంటే । సకలగుణుడ వాజాడయు గాదు ॥

చ॥ కపట మిదనరాదు కడునవుననరాదు । వుపమించరాదు వొల్లకుండగరాదు ।
యెపుడును శ్రీవేంకటేశ నీ చిత్తమింతే । విపరీతములు లేవు వెలితీ లేదు ॥